కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
శుక్రవారం 23 ఆగష్టు 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## హ్యాండ్లూమ్ టెక్నాలజీలో డిప్లొమాతో ఉపాది అవకాశాలు



4

# రైతుల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధం

- మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రైతుల కోసం తమ ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమే అని, ఈ దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాడతామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు.మొదటిగా ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు.అనంతరం రఘునాధపాలెం మండలం మంచుకొండ ప్రధాన రహదారి వద్ద పార్టీ పిలుపు మేరకు రైతు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. రుణమాఫీ ఆంక్షలు లేకుండా అందరికి అమలు చేయ్యాలని, లేని పక్షంలో ప్రజలే కాంగ్రెస్ మెడలు మిగతా 2లో..



## షరతులు లేని 'మాఫీ' కావాలి



- తెల్లరేషన్‌కార్డు నిబంధన ఎత్తివేయాలి...
- రూ.2లక్షల పైనున్న మొత్తం చెల్లించకుండానే వర్తింపజేయాలి..
- రైతులకు ఎవరి రాజీనామాలతో పనిలేదు...
- పొలిటికల్ మైలేజీ కోసం అధికార, ప్రధాన ప్రతిపక్షాల యత్నాలు
- 27న రైతుసంఘాల ధర్నాకు సీపీఐ(ఎం) మద్దతు
- సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

3



## అమేర్ అలీ ఖాన్‌కు శుభాకాంక్షలు తెలిపిన జావిద్

2

## రైతు రుణమాఫీ పై ప్రతిపక్ష పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దు

- అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అమలు జరుగుతుంది...
- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

3



## నూతన ఆర్వోఆర్ చట్టంపై అభిప్రాయాలు చెప్పండి: కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలను అందజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రెవిన్యూ అధికారులు, న్యాయవాదులు, నిపుణులతో నూతన రెవెన్యూ చట్టం-2024 ముసాయిదాపై వర్క్ షాప్ నిర్వహించారు. నూతన రెవెన్యూ చట్టం-2024 ముసాయిదా బిల్లు లో పేర్కొన్న అంశాలు, ఈ బిల్లు తీసుకురావడంలో గల ఉద్దేశ్యాన్ని జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం మిగతా 2లో..



# రైతుల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధం

(మొదటిపేజీ తరువాయి..)

వంచుతారు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణామాఫీ చిత్తశుద్ధి లేని రుణామాఫీ అని,ఎంత మందికి రుణామాఫీ ఇవ్వలో శాస్త్రీయంగా లెక్కలు లేకుండా చేశారన్నారు. రైతులు రుణాలు తీసుకుంటే పై ఉన్న వడ్డి చెల్లిస్తేనే రుణా మాఫీ అవుతుందని ఇప్పుడు అంటున్నారని మండిపడ్డారు. అనేక సంకేతిక కారణాలు అని చెప్పుకుంటూ కాలం వెల్లబుచ్చుతున్నారన్నారు. నాడు కేసీఆర్ గారు చేసినప్పుడు లేని సాంకేతిక సమస్యలు ఇప్పుడు ఎలా వస్తున్నాయి అని ధ్వజమెత్తారు. మాయమాట లు చెప్పి అధికారంలోకి వచ్చారని, అడ్డగోలు



ఆంక్షలు అర్థం లేని షరతులతో రైతులను మోసం చేస్తున్నారని పువ్వాడ అజయ్ మండిపడ్డారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు వీరునాయక్, నాయకులు ఆర్జేసి కృష్ణ, బీరెడ్డి నాగచంద్ర రెడ్డి, మద్దినేని వెంకట రమణ, కూరకుల నాగభూషణం, గుత్తా రవి, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ,నాగేండ్ల కోటి, మోతరపు శ్రావణి, పగడాల శ్రీ విద్య,కూరాకుల వలరాజు, ధోన్ వాన్ సరస్వతి, దండా జ్యోతి రెడ్డి, కన్నం ప్రసన్న, దానాల శ్రీకాంత్, తోట వీరభద్రం, దేవభక్తిని కిషోర్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు తాజ్ మాజీ కార్పొరేటర్లు మచ్చ నరేందర్, కొప్పెర నర్సింహారావు, దడాల రఘు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్వోఆర్ చట్టంపై అభిప్రాయాలు చెప్పండి: కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి..)

నూతన రెవెన్యూ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమమైన భూ రికార్డుల నిర్వహణను పరిశీలించిన నిపుణుల బృందం నూతన రెవెన్యూ చట్టం- 2024 ముసాయిదా బిల్లును రూపొందించిందని తెలిపారు. నూతన చట్టం రూపకల్పనలో ప్రజలను విస్తృతంగా భాగస్వామ్యం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు, గురువారం వర్క్ షాప్ నిర్వహించినట్లు ఆయన అన్నారు. భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండే విధంగా ముసాయిదా బిల్లుపై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు (రిటైర్డ్ & సర్వీస్) తమ సూచనలను అందజేయాలని కలెక్టర్ కోరారు. నూతన రెవెన్యూ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే వెంటనే



రాతపూర్వకంగా కలెక్టరేట్ కార్యాలయానికి అందిస్తే, వాటిని ఒక నివేదిక రూపంలో సిద్ధం చేసి తుది చట్ట రూపకల్పన కోసం సీసీఎల్ఏ కు సమర్పిస్తామని కలెక్టర్ అన్నారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న రెవెన్యూ ఉద్యోగులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు తమ సూచనలు సలహాలు తెలిపారు. గ్రామంలోని ఆబాది భూముల రికార్డులు అప్డేట్ చేయాలని, సాదా బైనమా భూముల రిజిస్ట్రేషన్ రుసుం వసూలు చేయాలని, పోజిషన్ కాలం ఉండాలని, అప్పిలేట్ అథారిటీ ఆర్డిఓ స్థాయిలో ఉండాలని వారు అన్నారు. సమగ్ర భూ సర్వే చేపట్టాలని వారు కోరారు. భూ రిజిస్ట్రేషన్ మార్పులు, సంబంధిత గ్రామంలో ప్రచారం చేయాలని వారు తెలిపారు. వారసత్వ ముటేషన్లు ఉచితంగా చేయాలని, రెవిన్యూ రికార్డులు రెవెన్యూ గ్రామాల వారిగా కాకుండా, గ్రామాల వారిగా చేపట్టాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులన్నిటిని పరిష్కరించాలని వారు తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలు కోసం ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, భూ సమస్యల అప్పిలేట్ అథారిటీ జిల్లా స్థాయిలోనే ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని తహసిల్దార్లు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖలీల్ పాషాకు ఉత్తమ సేవ పురస్కారం

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ నందు ఉత్తమ సేవలు అందించినందుకు ఖలీల్ పాషా కు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. ఖమ్మం దివ్యాంగ ఉద్యోగ సంఘం తరపున జిల్లా అధ్యక్షులు మందుల ఈదయ్య, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ బండి నాగేశ్వరరావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ట్రెజరర్ పృథ్వీరాజ్ తదితరులు అభినందనలు తెలియజేశారు తెలిపారు. అలాగే జిల్లా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బుర్రి బుర్రి



వినోద్ మరియు సంఘ సభ్యులు ఆలీ శేషు యాకూబ్ పాషా హరీష్ చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.

## అమేర్ అలీ ఖాన్‌కు శుభాకాంక్షలు తెలిపిన జావిద్







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** శాసన మండలి (యంఎల్ సి) సభ్యుడిగా ఇటివల ప్రమాణ స్వీకారం చేసిన అమేర్ అలీ ఖాన్ ను హైద్రాబాద్‌లో బుదవారం ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఉర్దూ జర్నలిజంలో పేరిని గన్నా" సియాసత్ "దినపత్రిక ఎడిటర్ గా, సామాజిక సేవా కార్యక్రమాలలో ఒక సామాజిక కార్యకర్తగా అమెర్ అలీ ఖాన్ చేస్తున్న కృషిని గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేసింది. వీరి తండ్రి జాహేద్ అలీ ఖాన్ కూడా పత్రికా పరంగా సామాజిక సేవల పరంగా ఖ్యాతి గడించారు. ముస్లిం మైనార్టీల పక్ష పాతిక కాంగ్రెస్ ప్రభుత్వం మొదటినుండి ముస్లిం మైనార్టీల పట్ల సానుకూల వైఖరితో వ్యవహరిస్తూ వస్తుందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ అని ఈ సందర్భంగా ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కరించేందుకు ఆ సమస్యల పట్ల ఎంతో అవగాహన కలిగిన అమేర్ అలీ ఖాన్ చిత్తశుద్ధితో పనిచేస్తారని నమ్మకం ఉంచిన కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిందన్నారు. శుభాకాంక్షలు తో పాటు మైనార్టీల సమస్యల సాధన పై ఆయనతోపాటు తాను కూడా పాటుపడతానని జావేద్ ప్రకటించారు.

## ఎన్‌జిఓస్ బలోపేతానికి కృషి చేయండి

● కృత్ఞతలు తెలిపిన ఖమ్మం జిల్లా ఆడహాక్ కమిటీ



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్: టి ఎన్ జి ఓస్ యూనియన్ బలోపేతానికి భాద్యులంతా చిత్తశుద్ధితో కృషిచేయాలని టి ఎన్ జి ఓస్ కేంద్రసంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ముజీబ్ పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా టి ఎన్ జి ఓస్ ఆడహాక్ కమిటీ సభ్యులు హైదరాబాద్ లోని కేంద్ర సంఘ భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి కేంద్ర సంఘ నాయకులకు కృత్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భాద్యులంతా యూనియన్ ను పటిష్టపరిచేందుకు పాటుపడాలని కోరారు. జిల్లాలో నూతనంగా నియమించిన కమిటీ సమర్ధవంతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని, అలాగే నిర్నీత సమయంలో పూర్తిచేసుకోని సమర్ధవంతమయిన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర నాయకులను ఘనంగా సన్మానించి కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్, సభ్యులు కె దుర్గాప్రసాద్, జయపాల్ విజయకుమార్, శ్రీధర్ సింగ్, నాయకులు కిరణ్ రెడ్డి, కొనార్, బిట్టా ప్రవీణ్, బుసా చంద్రశేఖర్, శ్రీకాంత్, పూసపాటి శ్రీనివాస్, రత్నాకర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు...

## ఖమ్మం జిల్లా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఐడి కార్డులు పంపిణీ





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: ఖమ్మం డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఐడి కార్డులను డిఎమ్ అండ్ హెచ్ఓ వరికూటి సుబ్బారావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ ఐడి కార్డును కలిగి ఉండటం వల్ల మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నుండి సపోర్ట్ మరియు గుర్తింపు లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుండెపోగు నరేష్, వైస్ ప్రెసిడెంట్ ఎం.వినయ్ కుమార్, సెక్రటరీ రాయండ్ల క్రాంతికుమార్, ఎండీ సల్మాన్, జి.కళ్యాణ్, జి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేని 'మాఫీ' కావాలి..

- తెల్లరేషన్‌కార్డు నిబంధన ఎత్తివేయాలి...
- రూ.2లక్షల పైనున్న మొత్తం చెల్లించకుండానే వర్తింపజేయాలి..
- రైతులకు ఎవరి రాజీనామాలతో పనిలేదు...
- పొలిటికల్ మైలేజీ కోసం అధికార, ప్రధాన ప్రతిపక్షాల యత్నాలు
- 27న రైతుసంఘాల ధర్నాకు సీపీఐ(ఎం) మద్దతు
- సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : రైతు రుణమాఫీ రాజకీయ రంగు పులుముకుందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి హరీశ్‌రావు మధ్య సవాళ్ల ప్రతిసవాళ్లుగా మారిందన్నారు. రైతులకు ఎవరి రాజీనామాలతో అవసరం లేదన్నారు..ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేస్తే చాలన్నారు. తెల్లరేషన్‌కార్డు నిబంధన ఎత్తివేయాలని, రూ.2 లక్షల పైనున్న మొత్తాన్ని చెల్లించకుండానే మాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై ఈనెల 27న రైతుసంఘాలు కలెక్టరేట్ల ఎదుట నిర్వహించే ధర్నాకు సీపీఐ(ఎం) మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. పొలిటికల్ మైలేజ్ కోసం అధికార, ప్రధాన ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ అయినట్లు ప్రకటించి సీఎం పచ్చి అబద్ధాలు ఆడారన్నారు. దీనికి ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రకటనలే నిదర్శనమన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నిక ల్లో హామీ ఇచ్చారు..పార్లమెంట్ ఎన్నికలప్పుడు సీఎం ఏ జిల్లాకు పోతే అక్కడి దేవుళ్ల సాక్షిగా ప్రమాణం చేశారని గుర్తు చేశారు. చాలెంజ్‌లు పూర్తయ్యాయి తప్ప రుణమాఫీ కాలేదని విమర్శించారు. ఆగష్టు 15 నాటికి మాఫీ పూర్తి చేస్తామని ప్రకటించిన మాట నిలబెట్టుకున్నట్లు చూపేందు కోసం మూడు విడతలుగా కొద్దిమందికే రూ.2లక్షల రుణమాఫీ చేశారని తెలిపారు.

**పొంతనలేని ప్రకటనలు...**

రూ.31 కోట్ల రుణాల మాఫీకి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఇప్పటి వరకు రూ.22వేల కోట్లు మాఫీ అయినట్లు సీఎం అబద్ధపు ప్రకటన చేశారని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి ఇప్పటి వరకు రూ.7,500 కోట్లు మాత్రమే జమైనట్లు ప్రకటన చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఎస్ఎల్బీసీ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 45 లక్షల మంది రైతులున్నారని, వీరికి రూ.49వేల కోట్లు మాఫీ చేయాలని తెలిపారు. కానీ ప్రభుత్వం రూ.31వేల కోట్లు మాత్రమే తేల్చిందన్నారు. కానీ అది కూడా పూర్తి చేయలేదన్నారు. రాష్ట్రంలోని 40 బ్యాంకుల్లో 5,742 బ్రాంచీల్లో 41,78,892 మంది రైతులు అప్పులు తీసుకున్నారని తెలిపారు. మాఫీ పూర్తిస్థాయిలో కాకపోవడానికి ప్రభుత్వం 31 రకాల సమస్యలు అడ్డువచ్చినట్లు సాకు చెబుతోందన్నారు. వీటిలో ప్రధాన సమస్య తెల్ల రేషన్‌కార్డని అన్నారు. రేషన్‌కార్డు ప్రామాణికం కాదని సీఎం, మంత్రులంటున్నారే తప్ప మార్గదర్శకాల్లో మాత్రం దానినే ప్రాతిపదికగా తీసుకున్నారని తెలిపారు. రుణమాఫీ మార్గదర్శకాల్లో తెల్లరేషన్‌కార్డు అనే నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సుమారు 15 ఏళ్లుగా రేషన్‌కార్డులు ఇవ్వలేదన్నారు. రూ.2లక్షల పైనున్నా మాఫీ చేయాలి... రూ.2లక్షలకు పైనున్నా అంత వరకు మాఫీ చేస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఆ పైనున్న డబ్బులు కట్టమని ఒత్తిడి చేస్తోందన్నారు. కాబట్టి రూ.2 లక్షల పైనున్న నగదును చెల్లించమనే కండీషన్ కూడా ఎత్తివేయాలని కోరారు. ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా నిజాయితీగా మాఫీ చేయాలన్నారు.

**40శాతంమందికే రుణమాఫీ**

రాష్ట్రవ్యాప్తంగా 40శాతం మందికే రుణమాఫీ చేశారన్నారు. ఖమ్మం జిల్లాలో కేవలం 30%మందికే మాఫీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 3.71 లక్షల మంది అర్హులైన రైతులుంటే 1.15 లక్షల మందికే రుణమాఫీ చేశారన్నారు. రాష్ట్రంలో 72 లక్షల మంది రైతులుంటే వివిధ కారణాలతో కేవలం 42 లక్షల మందికే రుణాలు అందుతున్నాయన్నారు.

**గత ప్రభుత్వ మాఫీలు వడ్డీకే సరి..**

గత ప్రభుత్వం రెండు విడతలుగా రూ.35,240 కోట్ల రుణమాఫీ చేసినా దానిలో రూ.21,800 కోట్లు వడ్డీల కిందనే జమ చేసినట్లు నున్నా వివరించారు. ప్రభుత్వం ఆలస్యంగా నిధులు జమ చేయడం వల్ల రైతులు లబ్ధి పొందలేకపోతున్నారన్నారు. కాబట్టి షరతులు లేకుండా.. ఆలస్యం కాకుండా రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. 27న కలెక్టరేట్ల ఎదుట రైతుసంఘాలు నిర్వహించే ధర్నాకు సీపీఐ(ఎం) కూడా మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, వై.విక్రమ్ పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పై ప్రతిపక్ష పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దు

- అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అమలు జరుగుతుంది...
- రాష్ట గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : రుణమాఫీ గురించి ప్రభుత్వం పై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దన్నారు రాష్ట గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..ఇప్పటికే 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసిందని ఆయన తెలిపారు. టెక్నీకల్ కారణం వల్ల రుణమాఫీ కాని రైతులకు కూడా ఖచ్చితంగా రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యిందని ఇప్పుడున్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ పని గట్టుకుని అసత్య ప్రచారం చేస్తుందని ఆయన మండిపడ్డారు. వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి రుణమాఫీ జరగని రైతుల వివరాలు సేకరిస్తున్నారని ఆయన అన్నారు. తొందరలోనే అర్హులైన ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ జరుగుతుందని ఆయన చెప్పారు.



# కీర్తి వస్తే వాళ్ళది.. అపకీర్తి వస్తే మాదా?

- మాజీ ఎమ్మెల్యే సండ్ర

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

కీర్తి వస్తే వాళ్ళది.. అపకీర్తి వస్తే మాదని అన్నటు చేస్తున్నారు ఈ మంత్రులు అని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో రైతు ధర్నా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ అందరికి అమలు చేయ్యాలని డిమాండ్ చేస్తూ రైతులు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణామాఫీ చిత్తశుద్ధి లేని రుణామాఫీ అని తెలిపారు. ఎంత మందికి రుణామాఫీ ఇవ్వలో శాస్త్రీయంగా లేక్కలు లేకుండా చేశారన్నారు. రైతు లు రుణాలు తీసుకుంటే పై ఉన్న వడ్డీ చేల్లిస్తేనే రుణా మాఫీ అవుతుందని ఇప్పుడు అంటున్నారని మండిపడ్డారు. అనేక సంకేతిక కారణాలు చెబుకుంటూ కాలంవెల్లబుచ్చుతున్నారన్నారు. గత పది సంవత్సరాలు అదే రైతులు అదే ఎకౌంట్స్ ఉన్నాయి అప్పుడు లేని సంకేతిక కారణాలు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయి. ఎన్నికల్లో ప్రతి రైతుకు రుణామాఫీ అన్నారు. ఇప్పుడు అంక్షలు పెడుతున్నారు. 4000 కోట్లు వృద్ధుల పెంక్షన్ అపారన్నారు. విధి విధానాలు లేకుండా స్పష్టమైన రుణామాఫీ ఇవ్వడం లేదని మండిపడ్డారు.రాజకీయంగా




రుణామాఫీ చేశాం అని అనిపించుకోవాటానికే రుణామాఫీ చేశారా.. ? రుణామాఫీ నుండి రైతులకు విముక్తి కల్పించటానికి చేశారా..? అని ప్రశ్నించారు. జిల్లాలో రుణామాఫీపై వివక్ష నెలకొందన్నారు. ఇప్పుడు ఉన్న జిల్లాలో ఇద్దరు మంత్రులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పని చేసిన వాళ్ళే ప్రభుత్వ పథకాలు అమలు చేసిన వాళ్ళే అన్నారు. ఇప్పుడు రెండు నెలలు ముందు పార్టీ మారీ పదువులు అనుభవిస్తున్నారన్నారు. అప్పుడు బీఆర్ఎస్‌ను పొగిడిన వాళ్ళే ఇప్పుడు తిడుతున్నారు.. ఈ జిల్లాలో ఉన్న మంత్రులన్నారు. కీర్తి వస్తే వాళ్ళది అపకీర్తి వస్తే మానది అన్నటు చేస్తున్నారు ఈ మంత్రులని మండి పడ్డారు. వృద్ధులకు ఇవ్వాల్సిన పెంక్షన్ డబ్బులు ఆపి వేరే విధంగా ఉపయోగిస్తున్నారు. ఇలా చెయ్యటం మంచి పద్దతి కాదన్నారు. చివరి రైతు వరకు న్యాయం జరిగే వరకు ఆందోళ ఆగాదు. ఇది అంతం కాదు ఆరంభమే అన్నారు.సీతారామ ప్రాజెక్టు హడావుడిగా చేశారు ఇప్పుడు నీళ్ళ వస్తున్నాయా? అని ప్రశ్నించారు. కేసిఆర్ గారు చేసిన సీతారామ ప్రాజెక్టును వాళ్ళ గొప్పగా చెప్పుకుంటున్నారు.. సీతారామ ప్రాజెక్టు పై అప్పట్లో



కేసిఆర్ ను పొగిడిన నోళ్ళే ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు. రైతులకు న్యాయం జరిగేలా పోరాటం చేద్దామన్నారు. శాంతియుతంగా న్యాయం కోసం పొరడదామన్నారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం అని అన్నారు. నెలలు గడుస్తున్న ఎలాంటి ఉసు లేదని మండిపడ్డారు. కౌలు రైతులకు రైతుబందు అన్నారు అసలు రైతులకే దిక్క లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పెళ్ళిళ్ళు కాలేదా... ? తులం బంగారం ఎమైంది..? అని ప్రశ్నించారు. ఆకాశమే హద్దుగా హామీలు ఇచ్చి విస్మరించారు. ప్రభుత్వ అధికారులను భాగస్వామ్యం చేసి రుణామాఫీ కానీ రైతులను గుర్తించి కారణాలు తెలిసుకొని చివర రైతు వరకు రుణామాఫీ వర్తించేలా చేయ్యాలన్నారు. ప్రశ్నిస్తే రైతులు మూరు?లని అంటున్నారు.. కేంద్రాని రాహుల్ గాంధీ ప్రశ్నించటం లేదా అన్నారు. కేంద్రంలో మీకు ప్రశ్నించే హక్కు ఎలా ఉందో రాష్ట్రంలో మాకు ఉందన్నారు. ప్రశ్నిస్తే ఆవహేళన చేస్తారా? అర్హత కలిగిన రైతంగాన్ని రుణామాఫీ వెంటనే చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## టీజీఓ, టీఎన్జీఓస్ కేంద్ర సంఘాలకు అఫ్జల్ హసన్ క్షమాపణ చెప్పాలి

- లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు
- టీజీఓ హెచ్చరిక

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :**టీజీవో సంఘం పైన- కేంద్ర సంఘ నాయకుల పైన అఫ్జల్ హసన్ చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామని (తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం)టీజీవో ఖమ్మం జిల్లా కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలోని ఫస్ట్ లెవెల్ గెజిటెడ్ ఆఫీసర్స్ నుంచి ఫోర్త్ లెవెల్ గెజిటెడ్ ఆఫీసర్స్ (డైరెక్టర్/అడిషనల్ కలెక్టర్ )వరకు రాష్ట్రంలోని 42 వేల మంది గెజిటెడ్ అధికారిని అధికారులు కలిగిన సంఘం అదేవిధంగా ఖమ్మం జిల్లాలోని 1502 మంది సభ్యులతోతెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా కలిగి ఉన్నది. మా సంఘంపై ఎస్.కె అఫ్జల్ హసన్ జూనియర్ అసిస్టెంట్ సర్వే మరియు భూమి రికార్డుల కార్యాలయం ఖమ్మం ..ఇతను నిన్న 20/08/2024 న కొన్ని పత్రికలలో సోషల్ మీడియాలో మరియు వాట్సాప్ గ్రూప్ లలో టీజీఓ సంఘం పైన కేంద్ర సంఘం నాయకుల పైన మరియు ప్రభుత్వం పైన ప్రజాప్రతినిధుల పైన తీవ్రమైన ఆరోపణలు అసత్యాలు ప్రచారాలు చేయడం . ఈ ఆరోపణలు మా సంఘ సభ్యులను తీవ్రమైన మనోవేదనకు గురిచేసాయి. గతంలో ఇతనపై అనేక ఆరోపణలు అక్రమాలు ల్యాండ్ డాక్యుమెంట్ల ట్యాంపరింగ్ పైన వార్తలు పేపర్లలో రావడం చదవటం జరిగింది. ప్రస్తుతం ఇతను అండర్ సస్పెండ్ మరియు బెయిల్ పైన ఉన్న ఇతను టీజీఓ సంఘం పైన టీజీవో కేంద్ర సంఘ నాయకుల పైన చేసిన ఆరోపణలు అతనే దిగజారుడుతనానికి నిదర్శనం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము . లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు సంఘం నుండి ఎదుర్కోవాల్సి వస్తుందని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా నాయకులు హెచ్చరించారు.

## హ్యాండ్లూమ్ టెక్నాలజీలో డిప్లొమాతో ఉపాది అవకాశాలు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కృషితో సిద్ధించిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు ప్రవేశాల కోసం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్, జాయింట్ డైరెక్టర్, హైదరాబాద్ బి. ఇందుమతి గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో డిప్లొమా చేస్తే కలిగి ఉపాది అవకాశాలు చాలా ఉంటాయన్నారు. అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 60 సీట్లను వినియోగించుకోవాలన్నారు. అడ్మిషన్ల కోసం వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి సమాచారము కోసం సహాయ సంచాలకులు, చేనేత జాళీశాఖ, హనుమకొండ కార్యాలములో సంప్రదించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమములో ఏడి, హ్యాండ్లూమ్ అండ్ టెక్ట్ టైల్ యం. విజయలక్ష్మి, తెలంగాణ పద్మశాలీ అధ్యక్షులు కమర్తపు మురళి, బిజ్జ వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లాలోని సహాకార సంఘాల అధ్యక్షులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి

**వనం నాగయ్య, కెరటం న్యూస్:** అడ్డగోలు ఆంక్షలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ రణం. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం లిజిల్లా బీఆర్ఎస్ పార్టీ వైరా, కొణిజర్ల, ఏన్కూర్, జూలూరుపాడు మండల అధ్యక్ష కార్యదర్శులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మరీ ఇతర మండల మరియు నియోజకవర్గ నాయకులు వారి మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద "బీఆర్ఎస్ రైతు ధర్నా" కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేసిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ వైరా, కొణిజెర్ల, ఏన్కూర్, జూలూరుపాడు మండల అధ్యక్ష కార్యదర్శులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మరీ ఇతర మండల మరియు నియోజకవర్గ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..



కాంగ్రెస్ రైతు రుణమాఫీ ఒక పెద్ద మోసం. కాంగ్రెస్ పూర్తి చేశామని చెప్పుకుంటున్న 2 లక్షల రుణమాఫీ పూర్తిగా బోగస్ మేనిఫెస్టోలో మాట ఇచ్చి చేసిన అతి పెద్ద మోసం. దారుణమైన దగా..! ఒకమాయ..! కాంగ్రెస్ ఎన్నికల్లో రైతు రుణమాఫీ చేస్తానని చెప్పింది 40 వేల కోట్లు, ఎస్ఎల్బీసీలో చెప్పింది 49 వేల 500 కోట్లు, కేబినెట్ లో చెప్పింది 31 వేల కోట్లు, బడ్జెట్‌లో చెప్పింది 26 వేల కోట్లు, మొన్న ప్రకటించింది మాత్రం 17,900 కోట్లు. కానీ ఇప్పటిదాకా రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు, కానీ ముందు చెప్పిన రైతుల లెక్క 47 లక్షలు అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రకటించినట్టుగా చేసిన రుణమాఫీ 17,934 కోట్లు, లబ్ది చేకూరింది కేవలం 22 లక్షల రైతులకు మాత్రమేనని అన్నారు. బీఆర్ఎస్ మొదటిసారి చేసిన లక్ష రుణమాఫీలోనే 35 లక్షల మంది రైతులకు..17 వేల కోట్లమాఫీ జరిగింది..!

అప్పుడు లక్షవరకు రుణమాఫీ చేస్తేనే 17వేల కోట్లు అయినప్పుడు ఇప్పుడు 2 లక్షలమాఫీకి 18వేల కోట్లుమాత్రమేనా? ఈ ఒక్కమాట చాలు కాంగ్రెస్ చేసిన మోసం ఏంటో చెప్పడానికి. రైతు రుణమాఫీ, రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు రైతుల నేరుగా రైతు ఖాతాల్లోకి వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. ఏక కాలంలో రుణమాఫీ అని మొత్తం మూడు విడతల్లో మమ అనిపించారు. మళ్ళీ దీనికి అడ్డమైన షరతులు, ఆంక్షలు విధించారని మండి పడ్డారు.

# షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి

- బిఆర్ఎస్ ముదిగొండ, మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండల కమిటీల ఆధ్వర్యంలో రాస్తారోకో

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి :** బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా గురువారం ఉదయం, రైతులు పక్షాన తక్షణమే ఎటువం టి షరతులు లేకుండా రైతుల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కొద్దిసే పు రాస్తా రోకోనునిర్వహించి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఎటువంటి షరతులు లేకుండా రైతుల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని రేషన్ కార్డు పాస్ బుక్ లేకపోయినా రుణాన్ని మాఫీ చేయాలని వారు నినాదాలు చేశారు ముదిగొండ, మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండల





పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మరీ ఇతర మండల మరియు నియోజకవర్గ నాయకులు పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులని నిలువన మోసం చేసి అధికారంలోకి వచ్చిందని వారు ఆరోపించారు ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పింది 40,000 కోట్ల రుణమాఫీ చేస్తామని కానీ ఆచరణలో అమలులో విఫలంచెందారన్నారు క్యాబినెట్ సమావేశంలో 31 వేల కోట్ల అమలు చేస్తామని కేవలం బడ్జెట్లో పెట్టింది 26 వేల కోట్లు మాత్రమేనని మొన్నటి లెక్కల ప్రకారం 17900 కోట్లు గాను కేవలం 7500 కోట్లు మాత్రమే అమలు చేశారని ఇంకా లక్షల్లో రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నా రని వారు ఆరోపించారు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఆర్థిక శాఖ మంత్రి రుణమాఫీ అందరికి వర్తింప చేస్తే తన పదవిని తృణప్రాయంగా వదులుకుంటానని సవాలు విసిరినా సవాలను స్వీకరిస్తూనే ఇప్పుడు రుణమాఫీ అమలు చేయకపోవడంతో రాజీనామా ఎవరు చేయాలో చెప్పాలన్నారు.

## కలం యోధుడు షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో కొవ్వత్తులతో ఘన నివాళులు..



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** కలం యోధుడు షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా గార్ల మండలం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో కొవ్వత్తులతో ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా గార్ల మండల టి యు డబ్ల్యూ జె (ఐజేయు) యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నేలం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి రూపన్ శంకర్ గౌరవ సలహాదారు వజ్రం నాగేశ్వరరావు లు మాట్లాడుతూ కలం యోధుడు షోయబుల్లాఖాన్ 1920 అక్టోబర్ 17న ఖమ్మం జిల్లా సుబ్లేడు లో హాజీబుల్ల ఖాన్ లాయ హున్నీషా బేగం లకు జన్మించారని ఉస్మానియా విద్యాలయంలో బిఏ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశారని పెన్నును గన్నుగా మార్చి అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్ర పట్టనీయకుండా వణికించిన షోయబుల్లాఖాన్ అక్షర వీరుడని ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణపాయంగా వదిలిన ధీరుడని పాత్రికేయ వృత్తికి వన్నెతెచ్చిన నిజాయితీపరుడని తన రచనల తో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడని లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరు దని ఆయన ఆశయ సాధనకై పాత్రికేయ మిత్రులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు అనంతరం షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శాంతి కుమార్, గద్దపాటి నరసింహ, శ్రీకాంత్, రాజశేఖర్ సురేందర్ పలు పార్టీల్లో నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## ఇఫ్ కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ




**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** ఇఫ్ కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ అద్వర్యములో వైట్ నాగారం గ్రామ ఆదివాసి గిరిజన పిల్లకు నోట్ పుస్తకాలు, అధ్యయన సామగ్రి పంపిణీ చేసారు . ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధశరథం మాట్లాడుతు పాటశాలకు చెందిన గిరిజన విద్యార్థినీ విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించటం కోసం వారికి అవసరమైన నోట్ పుస్తకాలు స్టడీ మెటీరియల్ అందచటము చాల సంతోషంగావుందని తెలుపుతూ , పిల్లలు కూడా బాగా చదవాలి ఉన్నంత అవకాశాలను అందిపుచ్చుకోవ లని కోరారు .గ్రామస్తులు కూడా పిల్లలను రోజు స్కూల్ కి పంపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోహనా చారి ఎఫికోర్ సంస్థ ప్రతినిధి కిరణ్ బాబు జాన్ బాబు పాల్గొన్నారు

## మొక్కలను మన ఇంటి సభ్యులు అనే భావనకు పెంచాలి



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం ప్రభుత్వ జూని యర్ కళాశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పంచా యితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీ.కె.పి. డి.వరరాజు మాట్లాడుతూ ప్లాంట్ వన్ ట్రీ ఫర్ మదర్ అనే ఉద్దేశ్యం తో మొక్కలు నాటడం మొక్కలపై ప్రేమను పెంచుకునేల చేస్తుంది అని.,నాటిన ప్రతి మొక్కను మన ఇంటి సభ్యుల భావనతో పెరిగేలా చెయ్యాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలియచేశారు. కళాశాల యన్.యస్. యస్ ప్రోగ్రాం అధికారి మల్లెల.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ వాలంటీర్ తన బాధ్యతగా మొక్కల పెంపుదలను .,వాటిని కాపాడే భాధ్యతను తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా మిర్యాల నారాయణ గుప్తా వర్ధంతి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర గాంధీ బిరుదాంకితులు, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు, కీర్తిశేషులు దేశభక్త శ్రీ మిర్యాల నారాయణ గుప్తా 42వ వర్ధంతి గురువారం శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులైన కురువెళ్ళ కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కురువెళ్ళ కృష్ణ మాట్లాడుతూ శ్రీ మిరియాల నారాయణ గుప్త సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, మాజీ కళ్యాణ మండప అధ్యక్షులు ఇరుకుళ్ల లక్ష్మీనరసింహారావు,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ అధ్యక్షులు కపిలవాయి జగన్మోహన్రా వు, రిటైర్డ్ ఎండిఓ మాధవరపు నాగేశ్వరరావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, మిరియాల వెంకటరమణ గుప్తా, కెరటం న్యూస్ రిపోర్టర్ పల్లపోతు ప్రసాదరావు, ఆర్యవైశ్య సంఘం మధిర టౌన్ ప్రధాన కార్యదర్శి వంగవీటి రాజశేఖర్, రిటైర్డ్ లెక్చరర్ సముద్రా ల లక్ష్మీపతిరావు, కళ్యాణ మండప కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్న యాలాద్రి స్తూపం ఆవిష్కరించిన బెజవాడ రవిబాబు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** అమరజీవి అల్లినగరం మాజీ సర్పంచ్ సిపిఐ నాయకులు కామ్రేడ్ గోసు చిన్న యాలాద్రి స్తూపంను ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి. ఈ సందర్భంగా సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో బెజవాడ రవి మాట్లాడుతూ ఆనాడు సయుధ పోరాటంలో అనేకమంది యువకిషోరలను అందించిన అల్లినగరం గ్రామంలో సయుధపోరాట యోధుడు తమ్రపత్ర గ్రహీత అమరజీవి కామ్రేడ్ వాసిరెడ్డి వెంకటపతి అడుగుజాడలలో నడుస్తూ మధిర ప్రాంతంలో సిపిఐ పార్టీని బలోపేతం చేసిన మహనీయుడు గోసు చిన్న యాలాద్రి అని తాను నమ్మిన సిద్ధాంతం కొరకు తుదిశ్వాస వీడేవరకు సిపిఐ లోనే కొనసాగుతూ అమరుడైన యాలాద్రి ధన్యుడని, పేదప్రజలకొరకు అల్లినగరం గ్రామ అభివృద్ధికొరకు నిరంతరం పోరాడుతూనే కొన్ని ప్రధాన సమస్యలను పరిష్కరించిన యాలాద్రి ఉత్తమ కమ్యూనిస్ట్ అని అందుకే గ్రామ ప్రజలు 2019 లో అతనిని సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారని అన్నారు. కామ్రేడ్ యాలాద్రి లేనిలోటు భారత కమ్యూనిస్ట్ పార్టీ మధిర మండలకమిటీకి తీరని లోటని, ఖమ్మం జిల్లా సిపిఐ సమితి పక్షాన వారికి సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మధిర మండల కార్యవర్గ సభ్యులు మంగళగిరి రామానుజం, అన్నవరపు సత్యన్నారాయణ, మాధవరెడ్డి, గోపి, అల్లినగరం సిపిఐ శాఖ కార్యదర్శి రాజా, యాలాద్రి గారి కుటుంబసభ్యులు,గ్రమ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.